# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 117 బుధవారం 04-02-2026 పేజీలు : 4 వెల : 2/-

Website:- https://www.crimecounter.in/



క్రైం కౌంటర్ News

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు

- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


రాజకీయ వేధింపులు నశించాలి:

## దేవరపల్లి మల్లేశ్వరి ఏక గ్రీవం.




- సహకరించిన మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి, వార్డు నాయకుల కు కృతజ్ఞతలు.
- దేవరపల్లి మల్లేశ్వరి ఏక గ్రీవం తో కోదాడ మున్సిపాలిటీ లో కాంగ్రెస్ బోణీ.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 03 ( జిల్లా బ్యూరో)

కోదాడ మున్సిపాలిటీ లో కాంగ్రెస్ బోణీ కొట్టింది. స్థానిక 11వ వార్డు నుండి కోదాడ దేవరపల్లి నాగిరెడ్డి సతీమణి దేవరపల్లి మల్లేశ్వరి కాంగ్రెస్ పార్టీ పక్షాన నామినేషన్ వేశారు. గత మూడు రోజులుగా వార్డులో ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. నామినేషన్ ల ఉప సంహరణ, దేవరపల్లి మల్లేశ్వరి పై పోటీలో ఉన్న వారు తమ నామినేషన్ ను ఉప సంహరించు కోవడం తో దేవరపల్లి మల్లేశ్వరి ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన ఏక గ్రీవం కు సహకరించిన మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి లకు, పోటీ నుండి ఉప సంహరించుకున్న అభ్యర్థులకు స్థానిక నాయకులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. తప్పకుండా వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తానన్నారు. ఏక గ్రీవం గా ఎన్నికైన దేవరపల్లి మల్లేశ్వరి కి స్థానిక నాయకులు, కార్య కర్తలు అభినందనలు తెలిపారు.

## కోదాడ 31 వ వార్డులో అంబరాన్ని అంటుతున్న సంబరాలు.








- కౌన్సిలర్ అభ్యర్థిగా కుసుమా బాబు ఏకగ్రీవ ఎన్నికతో కాంగ్రెస్ కార్యకర్తల్లో ఆనందోత్సవాలు.
- పుష్పగుచ్చాలు, మిఠాయిలతో అభినందనలు తెలుపుతున్న కార్యకర్తలు.
- అందరి సహకారంతో పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాను.
- కౌన్సిలర్ కుసుమ బాబు.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 03 ( జిల్లా బ్యూరో)

కోదాడ పట్టణ పరిధిలోని 31 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వార్డులో అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహిస్తున్నారు. కుసుమ బాబు నివాసానికి వెళ్లి పుష్పగుచ్చాలు అందజేసే మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా కుసుమ బాబు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి ల ఆశీస్సులు, స్థానిక నాయకుల సహకారం తో ఏక గ్రీవంగా ఎన్నికయ్యానని తెలిపారు.

## కోదాడ 31వ వార్డు లో ఎర్నేని కుసుమ బాబు ఏక గ్రీవం.



సహకరించిన మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి, వార్డు నాయకుల కు కృతజ్ఞతలు.

కుసుమ బాబు ఏక గ్రీవం తో కోదాడ మున్సిపాలిటీ లో కాంగ్రెస్ బోణీ.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 03 ( జిల్లా బ్యూరో)

కోదాడ మున్సిపాలిటీ లో కాంగ్రెస్ బోణీ కొట్టింది. స్థానిక 31వ వార్డు నుండి కోదాడ మాజీ సర్పంచ్ యెర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు కాంగ్రెస్ పార్టీ పక్షాన నామినేషన్ వేశారు. గత మూడు రోజులుగా వార్డులో ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. నామినేషన్ ల ఉప సంహరణ, కుసుమ బాబు పై పోటీలో ఉన్న వారు తమ నామినేషన్ ను ఉప సంహరించు కోవడం తో కుసుమ బాబు ఏక గ్రీవం గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన ఏక గ్రీవం కు సహకరించిన మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి లకు, పోటీ నుండి ఉప సంహరించుకున్న అభ్యర్థులకు స్థానిక నాయకులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. తప్పకుండా వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తానన్నారు. ఏక గ్రీవం గా ఎన్నికైన కుసుమ బాబు, మాజీ సర్పంచ్ యెర్నేని బాబులకు స్థానిక నాయకులు, కార్య కర్తలు అభినందనలు తెలిపారు.

## బూరుగుల తండా గ్రామంలో కరెంటు సమస్యలపై స్పందించిన విద్యుత్ శాఖ



క్రైమ్ కౌంటర్ న్యూస్ నేరేడుచర్ల మండల రిపోర్టర్ పాశం లూకాస్ ఫిబ్రవరి 03

నేరేడుచర్ల మండలంలోని బూరుగుల తండా గ్రామంలో మాలోతు నాగు నాయక్ సర్పంచ్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ వారు ప్రజా పాలన నిర్వహించడం జరిగింది. కరెంటు సమస్యలు ప్రజలు పడుతున్న ఇబ్బందులు గుర్తించి కొన్ని సమస్యలను పరిష్కరించడం జరిగింది. మరికొన్ని సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని విద్యుత్ శాఖ అధికారులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారి సృజన, నరసింహారెడ్డి, విజయ్, కిష్టయ్య గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల పిఏసిఎస్ ను సందర్శించిన వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి




క్రైమ్ కౌంటర్ న్యూస్ నేరేడుచర్ల మండల రిపోర్టర్ పాశం లూకాస్ ఫిబ్రవరి 03

సూర్యాపేట జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి నేరేడుచర్ల మండలంలోని పిఏసిఎస్ ను సందర్శించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఫర్టిలైజర్ యాప్ ఏవిధంగా పనిచేస్తుందో పర్యవేక్షించడం జిల్లాలో యూరియా కొరత లేదు. మరియు సరిపోను యూరియా నిల్వలు ఉన్నాయి కాబట్టి ఎవరికైతే అవసరమున్నదో ఆ రైతులు యూరియా యాప్ ద్వారా బుకింగ్ చేసుకుని తెచ్చుకోగలరని తెలిపారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఎక్కడి నుంచి అయినా రైతులు యూరియా యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చు అని తెలిపారు. యూరియా యాప్ కి సంబంధించిన ఫోన్ నెంబర్ లింక్ లేకుండా ఉన్నట్టయితే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి అప్డేట్ చేసుకోవాల్సిందిగా సూచించారు. మోతాదుకు మించి యూరియాని వాడినట్లయితే అనారోగ్య సమస్యలు వస్తాయని రైతులకు తెలియజేశారు కాబట్టి వ్యవసాయ యూనివర్సిటీ సూచనలకు అనుగుణంగా ఎంత యూరియా అవసరముంటుందో అంతే మోతాదులో వాడాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జావేద్ మరియు సొసైటీ సీఈవో శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## కోదాడ 21వ వార్డు ఏకగ్రీవం.



కౌన్సిలర్‌గా కట్టేబోయిన జ్యోతి శ్రీనివాస్ ఎన్నిక.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 03 ( జిల్లా బ్యూరో)

మున్సిపల్ ఎన్నికల బరిలో కోదాడ పురపాలక సంఘంలోని 21వ వార్డు ఏకగ్రీవమైంది. ఈ వార్డు నుంచి కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన కట్టేబోయిన జ్యోతి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు వెల్లడించారు. వార్డులో మొత్తం నలుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసే సమయానికి ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్లను వెనక్కి తీసుకున్నారు. బరిలో జ్యోతి శ్రీనివాస్ ఒక్కరే మిగలడంతో ఆమె ఎన్నిక ఖరారైంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వారిని నాయకులు గజమాలలతో ఘనంగా సన్మానించారు. తనకు అన్ని విధాలుగా సహకరించిన పగడాల రామచంద్రారెడ్డి, సుందరి వెంకటేశ్వర్లు, ఈశ్వర్ రావు, కట్టే బోయిన వీరస్వామి, బీరవెల్లి ప్రతాపరెడ్డి, దేవారం శ్రీనివాసరెడ్డి లతో పాటు వార్డు ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ పీఠం దక్కేది ఎవరికో...

- నువ్వా నేనా ఇరువార్గాల మధ్య పోటీ... ఓవైపు కాంగ్రెస్ మరోవైపు బీఆర్ఎస్. బిజెపి...
- ఇద్దరి మధ్యలోనే గట్టి పోటీ ఉంటుందన్న ప్రజలు...
- బీసీ నాయకునికి పబ్బం కడతారా లేదా బీసీలకు నిరాశ మిగులుతుందా ..?

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: -

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి అంటేనే చరిత్ర సృష్టించిన పేరు ప్రఖ్యాత ఉంది. ప్రస్తుతం కల్వకుర్తి పట్టణంలో మున్సిపాలిటీ ఎన్నికలు ఒక పెద్ద టాస్క్ అని చెప్పొచ్చు. ఏది ఏమైనా ప్రజల గుండెల్లో మాత్రం ఇంకా టిఆర్ఎస్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మర్చిపోలేక పోతున్నారు ప్రజలు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న కూడా కాంగ్రెస్ చేసిన పనులను మర్చిపోలేక పోతున్నారు ప్రజల్లోకి తీసుకోలేక విఫలమయ్యారు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు. గత పది సంవత్సరాలు మాత్రమే ప్రజలు గుండెల్లో టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురుతుంది. కాంగ్రెస్ రెండు సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రతి గడప ప్రతి ఇంటికి అభివృద్ధి పనులను తీసుకువెళ్ల వెళ్లలేదు అధికారులు నాయకులు పార్టీ శ్రేణులు విఫలమయ్యారు అని గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ పాతా కొత్త అనే రెండు వర్గ విభేదాలు ఉండడం వల్ల కొందరు పార్టీ కోసం కష్టపడ్డ వారికి సీటు దక్క పోవడంతో నిరుత్సాహంతో ఉన్నారు. పార్టీకి సైతం రిజైన్ చేశారు కొందరైతే మరికొందరైతే పార్టీ నుండి తప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఉచిత కరెంటు ఉచిత బస్సు ఇందిరమ్మ ఇండ్లు డబల్ బెడ్ రూమ్ ఉద్యోగాలు 2 లక్షల రుణమాఫీ గ్యాస్ సిలిండర్ మాత్రమే ప్రజల కు కొంతమేరకు చేరువైంది మిగతాది ప్రజల ముందు తీసుకు వెళ్ళడంలో ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో మరియు ఎమ్మెల్యేలు విఫలమయ్యారు. ప్రభుత్వం ఇచ్చిన లబ్ధిలలో కూడా కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ తదితర పార్టీలకు అన్ని రకాల పథకాలు అందాయి అది మరిచిన ప్రజలు టిఆర్ఎస్ బిజెపికి దీక్షగా సపోర్ట్ చేస్తున్నారు ఇదొక కారణమైతే.ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి అంటే చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రతి గడపకు ప్రతి ఇంటికి వెళ్లలేదు. సోషల్ మీడియాలో సైతం టిఆర్ఎస్ పార్టీ అవ్వ నడుస్తుంది కొనసాగుతుంది. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో కూడా వీక్ ఉందనే తేటతెలగా అర్థమవుతుంది. టిఆర్ఎస్ పార్టీకి కౌంటర్ ఇవ్వడానికి సైతం ఎన్నో ఒక అడుగు వెనక్కకు వేస్తున్నారు. కాంగ్రెస్ శ్రేణులు. టిఆర్ఎస్ అంటే భయమా లేక వారు చేసిన కార్యక్రమాలు చూసి వెనుకంచ వేస్తున్నారా . అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనా మున్సిపాలిటీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒక విధంగా ఉంటే కల్వకుర్తిలో మాత్రం కాంగ్రెస్ పార్టీని ఢీకొట్టడానికి బిజెపి టిఆర్ఎస్ కు ఒక టాస్క్ అని చెప్పొచ్చు ఇది ఇలా ఉండగానే టిఆర్ఎస్ బిజెపి అంతర్గతంగా ఒకటి అయ్యారని విషయం కోడైకొస్తుంది కల్వకుర్తిలో. కాంగ్రెస్ పార్టీ పక్కన పెడితే కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అభ్యర్థులను ఓడగొట్టడానికి సకల ప్రయత్నాలు ముమ్మరం చేశారు కల్వకుర్తి లో టిఆర్ఎస్ బిజెపి నాయకులు అని కల్వకుర్తిలో గుసగుసలు వినిపిస్తున్నాయి. చైర్మన్ పదవి ఒకటైతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా కాంగ్రెస్ అభ్యర్థులనే లక్ష్యంగా ఎంచుకున్న టిఆర్ఎస్ బిజెపి పార్టీ కార్యకర్తలు




శ్రేణులు. ఏది ఏమైనా కాంగ్రెస్ ను ఓడ కొట్టడానికి సకల ప్రయత్నాలు కొనసాగుతున్నరు. కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రతి గల్లీలలో ప్రతి వ్యక్తి అంతర్గతంగా పేట తెల్లగా అర్థమవుతుంది. అసలు కాంగ్రెస్ అభ్యర్థులు చేసిన తప్పేంటి అంటే. పార్టీ అభ్యర్థికి టికెట్ ఇవ్వడం తప్ప లేక అభ్యర్థి ఏమన్నా తప్పు చేశాడా అంటే వారి వద్ద ఆన్సర్ కూడా ఉందో లేదో వారికే తెలియాలి అంటున్నారు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. లేదా ఒక వ్యక్తిని లక్ష్యంగా చేసుకొని ఓడగోట్టడం కోసం పార్టీ అధికారంలో ఉన్న కూడా కల్వకుర్తి అభివృద్ధి కోసం దాదాపు కోట్ల రూపాయలు వీక్షించి స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి చేశాడు. అనే సంగతి మర్చిపోయారు కల్వకుర్తిలో కొందరు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంటున్నారు. కాంగ్రెస్ను గెలిపిస్తేనే కల్వకుర్తి మరింత అభివృద్ధి చెందుతుందని అభివృద్ధికి అడ్డు వేయడం ఇది సరైనది కాదు అని కల్వకుర్తి అంటే పార్టీలకు అతీతంగా ఉండి ఒక ఆదర్శంగా కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అధికారంలో ఉన్న పార్టీ నీ గెలిపించుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధికి అందరూ సహకరిస్తేనే కల్వకుర్తి నియోజకవర్గం మరింత ముందుకు వెళుతుందని కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నేరుగా ప్రజల దృష్టికి తీసుకువెళ్లి మాట్లాడడం చెప్పడం జరుగుతుంది . కాంగ్రెస్ శ్రేణులు అంటున్నారు. ఏది ఏమైనా ఎప్పటికీ కొందరు పార్టీ నాయకులు. ప్రజల మధ్యలోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను పక్కనపెట్టి గతంలో చేసిన కార్యక్రమాల గురించి చెప్పడం చాపకింది నీరుల పాకడం ఎంతవరకు సమంజసమని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంటున్నారు. 10 సంవత్సరాలలో చేయని అభివృద్ధి కార్యక్రమాలు గత ంలో లేని అభివృద్ధి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎక్కడ ఆగకుండా అభివృద్ధికి ముందుండి తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రజల మరియు నాయకుల అధికారుల బడుగు బలహీన వర్గాలుగా ఆశాజ్యోతి గా నిలిచినా ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది ఓన్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు ప్రజలకు చెప్పడంతో పాటు ప్రచారంలో భాగంగా ఓటర్లకు తెలుపుతున్నారు.

# దేవాలయంలో అభిషేకాలు





చిలుకూరు కలవొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అభిషేకాలు, ఆకు పూజలు, అన్నదాన కార్యక్రమం.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, చిలుకూరు. ఫిబ్రవరి 03 ( జిల్లా బ్యూరో)

ఫిబ్రవరి నెల 1 వ మంగళవారం, తెలుగు నెలలో మాఘమాసం లో 3 వ మంగళ వారం తేది. 03-02-2026 మన చిలుకూరు కాల్వొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకుని, ఆలయం చుట్టూ శ్రీ రామ జయ రామ జయజయ రామ అంటూ ప్రదక్షిణలు చేస్తూ వారి మొక్కుబడులు తీర్చుకుని, స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజలు నిర్వహించారు. భక్తులకు ఆలయం అర్చకులు స్వామి వారి దివ్య అనుగ్రహంతో సకల శుభాలు కలగాలని ఆశీస్సులు అందజేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్నదానం చేయించిన భక్తులు చిలుకూరు వాస్తవ్యులు శ్రీ పొందూరు నాగరాజు లక్ష్మి దంపతులు, ఉదయం శ్రీ పొందూరు నాగరాజు-లక్ష్మి దంపతులు ప్రత్యేక అభిషేకాలు , ఆకు పూజలు నిర్వహించారు. తదుపరి ఆలయం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ప్రసాదం అందజేసారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయం చైర్మన్ శ్రీ కొడారు వెంకటేశ్వర్లు, చలమయ్య శ్రీను, సమ్మిరెడ్డి , లక్ష్మయ్య , రోజా భవానీ, కొడారు లక్ష్మీ, మంగమ్మ, పద్మ, గ్రామం పెద్దలు, తదితరులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయం సంప్రదాయం ప్రకారం ఆలయం అర్చకులు చించాపట్నం రజనీ కాంత్ ఆచార్య అన్నదానం చేసిన భక్తులుకు స్వామి వారి మెమెంటో తో సన్మానం చేసి స్వామి వారి దివ్య ఆశీస్సులు అందజేశారు.

# కాల్వొడ్డుశ్రీ అభయాంజనేయ దేవాలయం లో అభిషేకాలు ఆకు పూజలు అన్నదానం




క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు ఫిబ్రవరి 3 కోదాడ నియోజకవర్గ ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలోని

చిలుకూరు కాల్వొడ్డు శ్రీ అభయాంజనేయ దేవాలయం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం,చేసుకుని, ఆలయం చుట్టూ శ్రీ రామ జయ రామ జయజయ రామ అంటూ ప్రదక్షిణలు చేస్తూ వారి మొక్కుబడులు తీర్చుకుని, స్వామి వారి కి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజలు నిర్వహించారు.భక్తులకు ఆలయం అర్చకులు స్వామి వారి దివ్య అనుగ్రహంతో సకల శుభాలు కలగాలని ఆశీస్సులు అందజేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్నదానం చేయించిన భక్తులు చిలుకూరు వాస్తవ్యులు.శ్రీ పొందూరు నాగరాజు లక్ష్మి దంపతులు, ఉదయం శ్రీ పొందూరు నాగరాజు లక్ష్మి దంపతులు ప్రత్యేక అభిషేకాలు , ఆకు పూజలు నిర్వహించారు. తదుపరి ఆలయం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ప్రసాదం అందజేసారు.ఇట్టి కార్యక్రమం లో ఆలయం చైర్మన్ శ్రీ కొడారు వెంకటేశ్వర్లు, చలమయ్య శ్రీను, సమ్మిరెడ్డి , లక్ష్మయ్య , రోజా భవానీ, కొడారు లక్ష్మీ, మంగమ్మ, పద్మ, గ్రామం పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయం సంప్రదాయం ప్రకారం ఆలయం అర్చకులు చించాపట్నం రజనీ కాంత్ ఆచార్య అన్నదానం చేసిన భక్తులు కు స్వామి వారి మెమెంటో తో సన్మానం చేసి స్వామి వారి దివ్య ఆశీస్సులు అందజేశారు.



# తెలంగాణలో టైఫాయిడ్ విలయతాండవం..




టైఫాయిడ్ మరణాల్లో దేశంలోనే తెలంగాణ రెండో స్థానంలో ఉండటం ఇప్పుడు పెను సంచలనంగా మారింది. దేశంలో టైఫాయిడ్‌తో ప్రాణాలు విడిచే ప్రతీ ఐదుగురిలో ఒకరు తెలంగాణకు చెందిన వారు అని ఆ నివేదిక వెల్లడించింది. 2023లో దేశంలో మొత్తం 1,075 మంది టైఫాయిడ్ కారణంగా చనిపోగా.. అందులో 202 మరణాలు ఒక్క తెలంగాణలోనే నమోదయ్యాయని పేర్కొంది. దేశవ్యాప్తంగా టైఫాయిడ్‌కు సంబంధించిన గణాంకాలు.. తెలంగాణను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. దేశంలో నమోదు అవుతున్న ప్రతీ 5 మరణాల్లో ఒకటి తెలంగాణ నుంచే ఉందని తాజాగా రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన రిపోర్ట్ వెల్లడించడం తీవ్ర కలకలం రేపుతోంది. 2023లో టైఫాయిడ్ బారినపడి 202 మంది చనిపోయినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా దేశంలోని అన్ని టైఫాయిడ్ మరణాల్లో 19 శాతం తెలంగాణ నుంచి ఉన్నట్లు ఆ రిపోర్ట్ చెబుతోంది. టైఫాయిడ్ వ్యాప్తికి ప్రధాన కారణాలు.. కలుషితమైన ఆహారం, నీరు, పారిశుద్ధ్య సమస్యలు అని నిపుణులు చెబుతున్నారు. అయితే టైఫాయిడ్ బారిన పడ్డ వారికి.. చికిత్సలో ఆలస్యం చేయడం వల్ల పేగులు దెబ్బతినడం వంటి ప్రాణాంతక సమస్యలు తలెత్తుతున్నాయని ఆ నివేదిక హెచ్చరించింది. 2023కు సంబంధించి రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన మెడికల్ సర్టిఫికేషన్ ఆఫ్ కాజ్ ఆఫ్ డెత్ రిపోర్ట్ ప్రకారం.. మన దేశంలో టైఫాయిడ్, పారాటైఫాయిడ్ కారణంగా మొత్తం 1,075 మరణాలు నమోదైనట్లు తెలుస్తోంది. ఇక భారతదేశంలోనే రెండో అత్యధికంగా 202 మరణాలతో తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది. ఇక 377 మరణాలతో మొదటి స్థానంలో ఉత్తర్‌ప్రదేశ్ ఉంది. అయితే దేశంలోని జనాభాలో తెలంగాణ జనాభా కేవలం 2.5 శాతం మాత్రమే కాగా.. టైఫాయిడ్ సంబంధిత మరణాల్లో మాత్రం 19 శాతం వాటాను కలిగి ఉండటం.. రాష్ట్రంలో పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో తెలుపుతోంది. మూడో స్థానంలో 118 మరణాలతో పంజాబ్.. 36 మరణాలతో ఢిల్లీ నాలుగో స్థానాల్లో నిలిచాయి.

# కేసీఆర్ జాతిపిత అయితే..



మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ జాతిపిత కేసీఆర్ అయితే.. తాను కూడా జాతిపితనే అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం.. తాను కూడా పోరాటం చేశానని గుర్తు చేశారు. సొంత పార్టీని ఎదిరించి, పదవులను వదులుకున్నట్లు తెలిపారు. అసలైన జాతిపిత అంటే.. తెలంగాణ కోసం అమరులైన వారేనని కోమటిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో భాగంగా మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను సిట్ అధికారులు విచారణ చేయడం పట్ల ఆ పార్టీ తీవ్రంగా మండిపడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చిన మహానేతను అవమానిస్తున్నారంటూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై గులాబీ శ్రేణులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ జాతిపిత అంటూ బీఆర్ఎస్ నేతలు కొనియాడుతుండగా.. కాంగ్రెస్ నేతలు మాత్రం తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలకు తెరతీశారు. కేసీఆర్ జాతిపిత అయితే.. తాను కూడా తెలంగాణ జాతిపితనే అంటూ వ్యాఖ్యానించారు. నల్గొండలో మంగళవారం పర్యటించిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరులే నిజమైన జాతిపితలు అని కొనియాడారు. సోనియా గాంధీ తెలంగాణ దేవత అని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ తెలంగాణ జాతిపిత అయితే.. తానూ జాతిపితనే అని అన్నారు. తెలంగాణ కోసం తన సొంత పార్టీ కాంగ్రెస్‌ను కూడా ఎదిరించానని చెప్పిన కోమటిరెడ్డి.. తనకు వచ్చిన పదవులకు రాజీనామాలు చేసి సర్వస్వం కోల్పోయినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ గానీ.. కోమటిరెడ్డి గానీ ఎన్నటికీ తెలంగాణ జాతిపితలు కాలేరని వ్యాఖ్యానించారు. మరోవైపు.. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీకికు ఘోర పరాభవం తప్పదని జోస్యం చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలు, సర్పంచ్ ఎన్నికల్లో జరిగిందే మళ్లీ ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లోనూ పునరావృతం కాబోతోందని పేర్కొన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ కనిపించకుండా పోవడం ఖాయమని విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలోని 5 కార్పొరేషన్లు, 90 మున్సిపాలిటీలను తమ పార్టీ కైవసం చేసుకుంటుందని.. నల్లగొండ కార్పొరేషన్‌పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తామని కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే నల్గొండ నియోజకవర్గంలో 1000 మంది పేదలకు ఇళ్లు కట్టించామని..

# హైదరాబాద్‌వాసులకు భారీ గుడ్‌న్యూస్..




హైదరాబాద్‌ను టూరిజం హబ్‌గా మార్చే దిశగా పర్యాటక శాఖ కీలక కసరత్తులు చేస్తోంది. ఇప్పటికే నగరంలో ఉన్న టూరిజమ్ స్పాట్‌లకు మరింత అట్రాక్షన్ కల్పించనుంది. హుస్సేన్ సాగర్, దుర్గం చెరువు ప్రాంతాల్లో హౌజ్ బోట్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మొత్తం 8 హౌజ్ బోట్‌లను ఏర్పాటు చేసి.. నగర వాసులకు సరికొత్త థ్రిల్‌ను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇంతకీ ఈ హౌజ్ బోట్‌ల సంగతి ఏంటి అనేది ఈ స్టోరీలో చూద్దాం. నిత్యం జాబ్, పనితో అలసిపోతున్న హైదరాబాద్ నగరవాసులకు ఆహ్లాదం కలిగించేందుకు తెలంగాణ టూరిజం శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలోని కీలక పర్యాటక ప్రాంతాలైన దుర్గం చెరువు, హుస్సేన్ సాగర్‌లలో హౌజ్ బోట్లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. నగరవాసుల నుంచి వస్తున్న డిమాండ్ల నేపథ్యంలోనే త్వరలోనే ఈ హౌజ్ బోట్లను తీసుకువచ్చి.. మరింత ఆహ్లాదాన్ని అందించేందుకు సిద్ధమైంది. ఒక్కో హౌజ్ బోటులో రెండు డబుల్ బెడ్రూమ్‌లు ఉండనున్నాయి. సాధారణంగా హైదరాబాద్ వాసులు వీకెండ్ అంటే నగరంలో షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లు, పార్క్‌లకు క్యూ కడతారు. అయితే దుర్గం చెరువు, హుస్సేన్ సాగర్ వంటి నీటి వనరులు ఉన్న ప్రాంతాల్లో మరింతమంది పర్యాటకులను ఆకర్షించేందుకు తెలంగాణ పర్యాటక శాఖ ఈ హౌజ్ బోట్‌ల ప్లాన్‌ను తెరపైకి తీసుకువచ్చింది. ఫ్యామిలీ, ఫ్రెండ్స్‌తో కలిసి నీటిపై అలా ప్రయాణిస్తూ.. నగరంలోనే నది, సముద్రం ఫీల్‌ను ఎంజాయ్ చేయాలనుకునేవారి కోసం ఈ హౌజ్ బోట్‌లను సిద్ధం చేస్తోంది. దుర్గం చెరువు, హుస్సేన్ సాగర్‌లో హౌజ్ బోట్లను త్వరలోనే అందుబాటులోకి తీసుకురానున్నారు. ఒక్కో బోటులో రెండు డబుల్ బెడ్రూంలను ఏర్పాటు చేయనున్నారు. ఆ బెడ్రూంలలో ఫ్యామిలీలతో కలిసి ఉండేందుకు అవకాశం కల్పించనున్నారు. ఈ హౌజ్ బోట్లు మొత్తం నీటిపైనే ప్రయాణం చేస్తాయి. అంటే నీటి మీద తేలియాడే ఇల్లు అని అర్థం. అందులో మనకు కావాల్సిన అన్ని రకాల మౌలిక సదుపాయాలు, ఫుడ్ క్యాంటీన్లను కూడా ఏర్పాటు చేయనున్నారు. ఇక ఒక్క దుర్గం చెరువులోనే ఏకంగా ఒకేసారి 6 హౌజ్ బోట్లను ఏర్పాటు చేయనున్నట్లు పర్యాటక శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఒక్కో దాంట్లో రెండు చొప్పున మొత్తం ఆరు హౌజ్ బోట్లలో 12 డబుల్ బెడ్రూంలు ఉండనున్నాయి. ఇక హుస్సేన్ సాగర్‌లో మొదట రెండు హౌజ్ బోట్లను ఏర్పాటు చేసి.. పర్యాటకుల రద్దీ దృష్ట్యా మరిన్ని అందుబాటులోకి తీసుకురావాలని టూరిజం శాఖ ప్రయత్నాలు చేస్తోంది. ఇది అందుబాటులోకి దుర్గం చెరువు, హుస్సేన్ సాగర్‌కు వచ్చే పర్యాటకుల సంఖ్య భారీగా పెరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు. అయితే హౌజ్ బోట్ల నిర్వహణను ప్రైవేటు వారికి అప్పగించనున్నట్లు తెలుస్తోంది. వీటికి సంబంధించి త్వరలోనే టెండర్లు పిలవనున్నట్లు సమాచారం. అదే సమయంలో ఈ హౌజ్ బోట్లను ప్రభుత్వమే నిర్వహిస్తే ఎలా ఉంటుంది అనేదానిపైన కూడా పర్యాటక శాఖ కసరత్తు చేస్తోంది. ప్రైవేటుకు అప్పగిస్తే వారి నుంచి ప్రభుత్వానికి ఎలా ఆదాయాన్ని రాబట్టాలి అనేది కూడా పరిశీలన చేస్తున్నారు. పీపీపీ మోడల్‌లో నిర్వహించడంపైనా పరిగణలోకి తీసుకుంటున్నారు. ఈ హౌజ్ బోట్ల తయారీ యూనిట్లు గోవాలో ఉండగా.. వాటిని అక్కడే తయారు చేయించి ఇక్కడికి తీసుకురావాలా లేక.. వాటిని ఇక్కడే తయారు చేసేలా ఏదైనా కొత్త కంపెనీని పిలవాలా అనేది కూడా సమాలోచనలు చేస్తున్నారు. నిర్వహణ బాధ్యతను ప్రైవేటుకు అప్పగిస్తే వారే.. హౌజ్ బోట్లను తయారు చేసుకుంటారనే దానిపైనా చర్చిస్తున్నారు. ఇక తెలంగాణలోని 19 జిల్లాల్లో నదులు, సరస్సుల్లో ఇప్పటివరకు 99 బోట్లు నడుపుతున్నారు. ఈ బోట్లలో ఎక్కేందుకు పర్యాటకులు భారీగా ఆసక్తి చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కొత్తగా మరిన్ని బోట్లు కూడా ఏర్పాటు చేసేందుకు అధికారులు కసరత్తులు చేపట్టారు. ఇందులో భాగంగానే దేశంలోని వేర్వేరు రాష్ట్రాల్లో అక్కడి పర్యాటక శాఖలు చేపట్టిన చర్యలను పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలోనే కొత్తగా మరో 9 బోట్లకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. పరిగి, జొన్నలబొగూడ, పర్ణశాల, రాయిగిరి, భద్రాచలం, వార్ధవెల్లి, రాయిగిరి, బోరంచ, నిజాంసాగర్ ప్రాంతాల్లో బోట్లకు మంచి డిమాండ్ ఉందని వాటికి అనుమతులు ఇవ్వాలని పర్యాటక శాఖ అధికారులు ఇప్పటికే రాష్ట్ర సర్కార్‌కు రిపోర్ట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే వాటిని ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు.



# టీ20 వరల్డ్‌కప్‌కు తెలుగోడు ఫిట్..



ఐసీసీ టీ - 20 వరల్డ్‌కప్ 2026కు ముందు భారత జట్టుకు తిలక్ వర్మ రూపంలో శుభవార్త. గాయం నుంచి కోలుకున్న తిలక్ వర్మ అమెరికాతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో అదరగొట్టాడు. 24 బంతుల్లో 38 పరుగులు చేసి, జట్టుకు విశ్వాసాన్ని నింపాడు. ఫిబ్రవరి 3న భారత జట్టుతో కలవనున్న తిలక్, వరల్డ్‌కప్‌కు ముందు ఫామ్‌లోకి రావడం అభిమానులకు ఆశలు రేకెత్తిస్తోంది. వరల్డ్‌కప్ ముందు జరిగే ప్రాక్టీస్ మ్యాచ్‌కు తిలక్ అందుబాటులో ఉండనున్నాడు. టీ20 వరల్డ్‌కప్ 2026కు ముందు భారత జట్టుకు శుభవార్త అని చెప్పొచ్చు. గాయంతో కొంతకాలంగా మైదానానికి దూరంగా ఉన్న యువ బ్యాటర్, తెలుగు తేజం తిలక్ వర్మ అమెరికాతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో ఆకట్టుకునే ప్రదర్శనతో తిరిగి ఫామ్‌లోకి వచ్చాడు. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో జరిగిన భారత్-ఏ, అమెరికా జట్ల మధ్య జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో తిలక్ మూడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగాడు. 24 బంతుల్లో 38 పరుగులు చేశాడు. తిలక్ ఇన్నింగ్స్‌లో మూడు ఫోర్లు, రెండు సిక్స్‌లు ఉన్నాయి. స్పీడ్‌గా ఆడే క్రమంలో ఔటైనప్పటికీ, తిలక్ ఇన్నింగ్స్ జట్టు మేనేజ్‌మెంట్‌కు విశ్వాసాన్ని పెంచింది. జనవరి 2026లో పొట్ట భాగానికి శస్త్రచికిత్స చేయించుకున్న తిలక్, ఆ కారణంగా న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌కు దూరమయ్యాడు. అతడి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి నమ్మకం ఏర్పడే వరకు బీసీసీఐ అతడిని ఆడించలేదు. తాజాగా జరిగిన ఈ మ్యాచ్‌తో అతడు పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధించినట్లు స్పష్టమైంది. ఈ మ్యాచ్‌లో తిలక్, ఓపెనర్ నారాయణ్ జగదీశన్‌తో కలిసి రెండో వికెట్‌కు 113 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. జగదీశన్ 55 బంతుల్లో 104 పరుగులు చేసి జట్టు భారీ స్కోరు సాధించడంలో ప్రధాన పాత్ర పోషించాడు. తిలక్ బౌలింగ్‌లో కూడా ఒక ఓవర్ వేసి ఆండ్రీస్ గౌస్ వికెట్ పడగొట్టాడు. భారత్-ఏ జట్టు ముందుగా బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 238 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో అమెరికా జట్టు 200 పరుగులకే పరిమితమైంది. రవి బిష్ణోయ్ మూడు వికెట్లు తీసి విజయంలో కీలకంగా నిలిచాడు. దీంతో భారత్-ఏ జట్టు 38 పరుగుల తేడాతో విజయం సాధించింది. తిలక్ ఈ మ్యాచ్ తర్వాత రెండో వార్మప్ మ్యాచ్‌కు దూరంగా ఉండనున్నాడు. ఫిబ్రవరి 3న భారత ప్రధాన జట్టుతో కలవనున్నాడు, వరల్డ్‌కప్‌కు ముందు జరిగే చివరి ప్రాక్టీస్ మ్యాచ్‌లకు అందుబాటులో ఉండనున్నాడు. ఫిబ్రవరి 7న వాంఖడే స్టేడియంలో అమెరికాతో జరిగే తొలి మ్యాచ్‌లో ఆడే అవకాశం ఉంది. గత ఏడాది కాలంగా తిలక్ వర్మ భారత టీ20 జట్టులో కీలక ఆటగాడిగా మారాడు. ఆసియా కప్ 2025 ఫైనల్లో పాకిస్తాన్‌పై అజేయంగా 69 పరుగులు చేసి జట్టుకు విజయం అందించాడు. 2024లో దక్షిణాఫ్రికాపై వరుసగా రెండు సెంచరీలు సాధించి తన స్థాయిని చాటుకున్నాడు. టీ20 వరల్డ్‌కప్‌కు ఎంపికైన భారత జట్టులో తిలక్ కీలక సభ్యుడిగా ఉన్నాడు. అతడు తిరిగి ఫామ్‌లోకి రావడం జట్టుకు మరింత బలం చేకూర్చనుంది. టోర్నమెంట్ ప్రారంభానికి ముందు అతడి ఫిట్‌నెస్, బ్యాటింగ్ ఫామ్ పుంజుకోవడం భారత అభిమానులకు కూడా ఆశలు పెంచుతోంది.

## కొలంబోలో అడుగుపెట్టిన పాకిస్తాన్ టీమ్

# హై డ్రామా

హైలైట్:

- భారత్ - పాక్ మ్యాచ్‌పై తీవ్ర గందరగోళం
- వివాదం కొనసాగుతున్న సమయంలోనే కొలంబోలో పాక్
- ఫిబ్రవరి 7న నెదర్లాండ్స్‌తో తొలి మ్యాచ్




ఐసీసీ టీ - 20 వరల్డ్ కప్ 2026 కోసం పాకిస్తాన్ జట్టు కొలంబో చేరుకుంది. అయితే, భారత్‌తో మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేయాలనే ప్రభుత్వ ఆదేశాలతో క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ నిర్ణయం వల్ల పాకిస్తాన్ ఆర్థికంగా నష్టపోవడంతో పాటు టోర్నీ ఆదాయంపై కూడా ప్రభావం పడనుంది. మాజీ ఆటగాళ్లు ప్రభుత్వ నిర్ణయానికి మద్దతు తెలుపుతుండగా, ఐసీసీ పునరాలోచించాలని సూచించింది. ఫిబ్రవరి 15న అసలు ఏం జరుగుతుందో చూడాలి! ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ 2026కు ముందు పాకిస్తాన్ జట్టు శ్రీలంక రాజధాని కొలంబోకు చేరుకుంది. భారత్‌తో జరగాల్సిన కీలక మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేసే అంశంపై కొనసాగుతున్న వివాదాల మధ్యే పాకిస్తాన్ జట్టు శ్రీలంకకు రావడం ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సల్మాన్ అలీ ఆఘా నాయకత్వంలో ఉన్న 15 మంది సభ్యుల పాకిస్తాన్ జట్టు సోమవారం కొలంబో చేరుకుంది. భారత జట్టుతో ఫిబ్రవరి 15న జరగాల్సిన మ్యాచ్‌లో పాల్గొనవద్దని పాకిస్తాన్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో, ఈ నిర్ణయం చుట్టూ పెద్ద ఎత్తున వివాదం నెలకొంది. టోర్నీకి ముందు సన్నాహాలపై ప్రస్తుతం పాకిస్తాన్ జట్టు దృష్టి సారించింది. మంగళవారం ఆటగాళ్లకు విశ్రాంతి ఇచ్చిన జట్టు, బుధవారం ఐర్లాండ్‌తో జరిగే ఏకైక వార్మప్ మ్యాచ్‌లో పాల్గొననుంది. ఈ మ్యాచ్ సింహళీస్ స్పోర్ట్స్ క్లబ్ మైదానంలో జరగనుంది. ఇదే మైదానం గ్రూప్-ఏలో పాకిస్తాన్ ఆడే మూడు మ్యాచ్‌లకు వేదిక కానుంది. గ్రూప్-ఏలో పాకిస్తాన్‌తో పాటు డిఫెండింగ్ ఛాంపియన్ భారత్, అమెరికా, నెదర్లాండ్స్, నమీబియా జట్లు ఉన్నాయి. పాకిస్తాన్ ఫిబ్రవరి 7న నెదర్లాండ్స్‌తో తమ తొలి మ్యాచ్ ఆడనుంది. అయితే భారత్ మ్యాచ్ బాయ్‌కాట్ అంశంపై పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ప్రస్తుతం కఠిన పరిస్థితుల్లో చిక్కుకుంది. ఈ నిర్ణయాన్ని పునరాలోచించాలని ఐసీసీ ఇప్పటికే సూచించినట్లు సమాచారం. భారత్‌తో మ్యాచ్ ఆడకపోతే పాకిస్తాన్ భారీ ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొనే అవకాశం ఉందని ఐసీసీ హెచ్చరిస్తున్నట్లు తెలుస్తోంది. భారత్‌ఉపాకిస్తాన్ మ్యాచ్ జరగకపోతే టోర్నీ ఆదాయంపై కూడా తీవ్ర ప్రభావం పడనుంది. ప్రసార హక్కుల సంస్థ జియోస్టార్ ఇప్పటికే తమ ఒప్పందంపై పునర్విమర్శ కోరుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ మ్యాచ్ లేకపోతే ప్రకటనల ద్వారా రూ.200 నుంచి రూ.250 కోట్ల వరకు నష్టం వాటిల్లే అవకాశముందని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 10 సెకన్ల ప్రకటనకు రూ.40 లక్షల వరకు వసూలు చేసే స్థాయిలో ఈ మ్యాచ్‌కు ఆదరణ ఉంది. మాజీ కెప్టెన్లు షాహిద్ అఫ్రిది, మహమ్మద్ యూసుఫ్, రషీద్ లతీఫ్, మొయిన్ ఖాన్, సర్ఫరాజ్ అహ్మద్, మొహ్సిన్ ఖాన్ లాంటి పలువురు మాజీ క్రికెటర్లు ప్రభుత్వ నిర్ణయానికి మద్దతు తెలుపుతూ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే టోర్నీ ప్రారంభానికి సమయం దగ్గర పడుతుండటంతో, పాకిస్తాన్ తుది నిర్ణయం ఏవిధంగా ఉంటుందన్నది అంతర్జాతీయ క్రికెట్ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

# అందరికంటే ఆలస్యంగా శ్రీలంక స్క్వాడ్ ప్రకటన..

ఐసీసీ టీ - 20 వరల్డ్‌కప్ 2026 కోసం శ్రీలంక జట్టు కీలక మార్పులతో సిద్ధమైంది. కమిందు మెండిస్‌కు చోటు దక్కితే, ధనంజయ డిసిల్వాకు మొండి చేయి చూపారు. అనుభవం, నిలకడపై నమ్మకంతో కమిందును తీసుకున్నారు. శనక కెప్టెన్‌గా, నిస్సాంక, కుశాల్ మెండిస్ వంటి బ్యాట్స్‌మెన్‌లతో జట్టు బలంగా కనిపిస్తోంది. యువ ఆటగాడు పవన్ రత్నాయకేపై అంచనాలున్నాయి. ఫిబ్రవరి 7 నుంచి టీ 20 వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. టీ20 వరల్డ్‌కప్ 2026కి ముందు శ్రీలంక జట్టు కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని జట్ల కంటే ఆలస్యంగా స్క్వాడ్‌ను ప్రకటించిన శ్రీలంక.. జట్టులోకి కమిందు మెండిస్‌ను మళ్లీ తీసుకుంటూ, కీలక ఆటగాడు ధనంజయ డిసిల్వాను తప్పించింది. ఈ నిర్ణయం ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో చర్చకు దారి తీస్తోంది. ఇటీవల కాలంలో టీ20 ఫార్మాట్‌లో కమిందు మెండిస్ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయినా సెలెక్టర్లు అతని అనుభవం, మధ్యవరుసలో నిలకడగా ఆడే సామర్థ్యంపై నమ్మకం పెట్టుకున్నారు. ఇప్పటివరకు 35 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 540 పరుగులు చేసిన కమిందు, ఈసారి వరల్డ్‌కప్‌లో కీలక పాత్ర పోషిస్తాడని జట్టు యాజమాన్యం భావిస్తోంది. మరోవైపు ధనంజయ డిసిల్వా ఇటీవల సిరీస్‌ల్లో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. ఈ ఏడాది మూడు ఇన్నింగ్స్‌ల్లో కేవలం 43 పరుగులు మాత్రమే చేయడంతో పాటు ఒకే ఒక్క వికెట్ మాత్రమే పడగొట్టాడు. ఈ కారణంతోనే సెలెక్టర్లు అతన్ని జట్టులోకి తీసుకోకుండా, మరింత స్థిరమైన ఆటగాళ్లపై దృష్టి పెట్టారు. ఈ టోర్నమెంట్‌లో శ్రీలంక జట్టుకు దాసున్ శనక కెప్టెన్‌గా కొనసాగనున్నాడు. అతని ఆల్‌రౌండర్ ప్రదర్శన, నాయకత్వం జట్టుకు కీలకంగా మారనుంది. బ్యాటింగ్ విభాగంలో పాతుమ్ నిస్సాంక, కుశాల్ మెండిస్, చరిత అసలంక, కుశాల్ పెరెరా వంటి అనుభవజ్ఞులు ఉండటంతో జట్టు బలంగా కనిపిస్తోంది. యువ ఆటగాడు పవన్ రత్నాయకే కూడా ఈసారి జట్టులో చోటు సంపాదించాడు. ఇంగ్లండ్‌తో జరిగిన సిరీస్‌లో అతను చేసిన శతకం, టీ20లో వేగంగా చేసిన పరుగులు సెలెక్టర్లను ఆకట్టుకున్నాయి. భవిష్యత్తు స్టార్‌గా అతనిపై అంచనాలు పెరిగాయి. బౌలింగ్ విభాగంలో వనిందు హసరంగ, మహీష్ తీక్షణ స్పిన్ దళానికి నాయకత్వం వహిస్తుండగా, పేస్ విభాగంలో దుష్మంత చమీర, మతీష పథిరాన కీలక పాత్ర పోషించనున్నారు. అయితే ప్రమోద్ మదుషన్, నువాన్ తుషారా, బినుర ఫెర్నాండోలకు ఈసారి జట్టులో అవకాశం దక్కలేదు. గ్రూప్ బీలో ఆస్ట్రేలియా, ఐర్లాండ్, ఒమాన్, జింబాబ్వే జట్లతో కలిసి శ్రీలంక పోటీ పడనుంది. కొలంబో, పల్లెకెలే వేదికలపై మ్యాచ్‌లు జరగనున్నాయి. సహ ఆతిథ్య దేశంగా బరిలోకి దిగుతున్న శ్రీలంక, హోం గ్రౌండ్ అడ్వాంటేజ్‌ను ఉపయోగించుకొని మరోసారి ట్రోఫీ సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2014లో భారత్‌పై గెలిచి టైటిల్ గెలిచిన జ్ఞాపకాలను అభిమానులు గుర్తు చేసుకుంటున్నారు.




**శ్రీలంక జట్టు**

దాసున్ శనక (కెప్టెన్), పాతుమ్ నిస్సాంక, కమిల్ మిశారా, కుశాల్ మెండిస్, కుశాల్ పెరెరా, చరిత అసలంక, కమిందు మెండిస్, జనిత్ లియానగే, పవన్ రత్నాయకే, దునిత్ వెల్లాలగే, వనిందు హసరంగ, మహీష్ తీక్షణ, దుష్మంత చమీర, మతీష పథిరాన, ఇషాన్ మలింగా.

# ఢిల్లీ ఘన విజయం: ఫైనల్‌కు చేరిన క్యాపిటల్స్




నేటి మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్ 2026) ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుత విజయాన్ని నమోదు చేసి వరుసగా నాలుగోసారి ఫైనల్‌కు చేరుకుంది. వడోదరలోని కోటాంబి స్టేడియంలో గుజరాత్ జెయింట్స్‌తో జరిగిన ఈ కీలక పోరులో టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 168 పరుగులు చేసింది. గుజరాత్ బ్యాటర్లలో బెత్ మూనీ 51 బంతుల్లో 62 పరుగులతో అజేయంగా నిలిచి ఇన్నింగ్స్‌ను నడిపించగా, జార్జియా వేర్హామ్ 35 పరుగులతో రాణించింది. ఢిల్లీ బౌలర్లలో చినెల్ హెన్రీ 3 వికెట్లతో గుజరాత్ స్కోరును కట్టడి చేయడంలో కీలక పాత్ర పోషించింది. అనంతరం 169 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్లు షఫాలీ వర్మ (31), లిజెల్ లీ (43) పవర్‌ప్లేలోనే విధ్వంసం సృష్టించి 89 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. వీరిద్దరూ ఒకే ఓవర్లో జార్జియా వేర్హామ్ బౌలింగ్‌లో అవుటైనప్పటికీ, కెప్టెన్ జెమీమా రోడ్రిగ్స్ (41) మరియు లారా వోల్వార్డ్ (32బి) బాధ్యతాయుతంగా ఆడి జట్టును విజయతీరాలకు చేర్చారు. చివరికి మారిజన్ కాప్ ఫోర్ కొట్టి మ్యాచ్‌ను ముగించడంతో ఢిల్లీ కేవలం 15.4 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ విజయంతో ఢిల్లీ క్యాపిటల్స్ ఫిబ్రవరి 5న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరగనున్న గ్రాండ్ ఫైనల్‌లో అమీతుమీ తేల్చుకోనుంది. ఆల్ రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న ఢిల్లీ ఈసారి ఎలాగైనా టైటిల్ గెలవాలనే పట్టుదలతో ఉంది.


# ఒంటరిని చేసి గేమ్ స్టార్ట్ చేసిన ఐసీసీ!




ఐసీసీ టీ - 20 వరల్డ్‌కప్ 2026లో భారత్‌తో మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేయాలనే పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) నిర్ణయం ఒంటరితనంలోకి నెట్టింది. భారత్‌తో మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేసే విషయంలో ఇతర దేశాల మద్దతు లభించకపోవడంతో పాటు, ఐసీసీ నుంచి హెచ్చరికలు రావడంతో పీసీబీ తీవ్ర ఒత్తిడిలో ఉంది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు తీసుకున్న నిర్ణయం కొనసాగితే భారీ ఆర్థిక నష్టాలతో పాటు నిషేధాలు ఎదుర్కోవాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ 2026లో భారత్‌తో జరగాల్సిన కీలక మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేయాలనే నిర్ణయంతో పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తీవ్ర ఒంటరితనంలోకి వెళ్లినట్టు తెలుస్తోంది. ఫిబ్రవరి 15న జరగాల్సిన ఈ మ్యాచ్ విషయంలో ఇతర దేశాల క్రికెట్ బోర్డుల మద్దతు కోసం పీసీబీ చేసిన ప్రయత్నాలు పూర్తిగా విఫలమైనట్లు సమాచారం. తమ నిర్ణయానికి అంతర్జాతీయ మద్దతు లభిస్తుందని ఆశించిన పీసీబీ, పలు దేశాల బోర్డులను సంప్రదించినప్పటికీ ఎవరి నుంచీ అనుకూల స్పందన రాలేదని వర్గాలు చెబుతున్నాయి. అంతేకాదు, ఇప్పటివరకు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ)కి అధికారికంగా లేఖ కూడా పంపకపోవడం విమర్శలకు దారి తీసింది. ఇతర దేశాల బోర్డులు పీసీబీ నిర్ణయంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ అంశంలో పాకిస్తాన్‌కు చట్టపరమైన బలం లేదని, ఇది కావాలని సృష్టించిన వివాదంగా కనిపిస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. బంగ్లాదేశ్‌కు మద్దతుగా ఈ నిర్ణయం తీసుకున్నామని పీసీబీ చెబుతున్నప్పటికీ, వాస్తవ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని వారు అంటున్నారు. ఇటీవల అండర్-19 వరల్డ్‌కప్‌లో పాకిస్తాన్ యువజట్టు భారత్‌తో ఎలాంటి అభ్యంతరం లేకుండా ఆడటం, అదే రోజున పాకిస్తాన్ మహిళల జట్టు కూడా భారత్‌తో మ్యాచ్ ఆడేందుకు సిద్ధంగా ఉండటం వంటి అంశాలు పీసీబీ వాదనలను బలహీనపరుస్తున్నాయి. మరోవైపు, ఈ మ్యాచ్ శ్రీలంకలోని కొలంబోలో జరగనుండటంతో భద్రతా సమస్యల అంశం ఇక్కడ వర్తించదని క్రికెట్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. న్యూట్రల్ వేదికలో మ్యాచ్ ఉండగా బాయ్‌కాట్ చేయడం సమంజసం కాదని అంటున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఐసీసీ ఇప్పటికే సెలెక్టివ్ పార్టిసిపేషన్‌పై హెచ్చరికలు జారీ చేసింది. పూర్తి స్థాయిలో పాల్గొనకుండా వెనక్కి తగ్గితే, పాకిస్తాన్ క్రికెట్ వ్యవస్థపై దీర్ఘకాలిక ప్రభావాలు పడతాయని పేర్కొంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం, ఈ నిర్ణయం కొనసాగితే పీసీబీకి భారీ ఆర్థిక నష్టాలు ఎదురయ్యే అవకాశం ఉంది. దాదాపు 38 మిలియన్ డాలర్ల వరకు జరిమానాలు, పాయింట్ల కోత, టోర్నమెంట్ నుంచి నిషేధం వంటి చర్యలు తీసుకునే అవకాశమూ ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం పాకిస్తాన్ క్రికెట్ బోర్డు తీవ్ర ఒత్తిడిలో ఉన్నట్టు కనిపిస్తోంది. ఇతర దేశాల మద్దతు లేకపోవడం, ఐసీసీ నుంచి స్పష్టమైన హెచ్చరికలు రావడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. ఇప్పటికైనా నిర్ణయాన్ని పునరాలోచించకపోతే, భవిష్యత్తులో పాకిస్తాన్ క్రికెట్‌కు తీవ్రమైన పరిణామాలు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు.




## దిల్ రాజు నిర్మాణంలో బాలయ్య మూవీ..



నందమూరి బాలకృష్ణ వరుస విజయాలతో మాస్ ఇమేజ్‌ను మరింత బలపరుచుకున్నప్పటికీ 'అఖండ 2'పై వచ్చిన మిక్స్‌డ్ టాక్ అభిమానులను కొంత నిరాశపరిచింది. ప్రస్తుతం ఆయన గోపీచంద్ మలినేని దర్శకత్వంలో యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు. ఇదిలా ఉండగా, మలయాళ దర్శకుడు హనీఫ్ అదెనితో బాలకృష్ణ ఓ భారీ యాక్షన్ సినిమా చేయనున్నారన్న వార్తలు టాలీవుడ్‌లో హాట్‌టాపిక్‌గా మారాయి. 'మార్కో'తో స్టైలిష్ వయొలెంట్ యాక్షన్‌కు గుర్తింపు తెచ్చుకున్న హనీఫ్, బాలయ్య పవర్‌ఫుల్ ఇమేజ్‌కు కొత్త డైమెన్షన్ ఇవ్వగలడని అభిమానులు భావిస్తున్నారు. నట సింహం, గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ అంటే పవర్‌ఫుల్ రోల్స్‌కి పెట్టింది పేరు. 'అఖండ','వీరసింహారెడ్డి', 'భగవంత్ కేసరి', 'డాకు మహరాజ్' వంటి సినిమాలతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన బాలకృష్ణ... ఇటీవల వచ్చిన 'అఖండ 2' విషయంలో అభిమానుల్ని కాస్త నిరాశ పరిచారనే చెప్పాలి. ఈ చిత్రం కథా పరంగా అంచనాలు అందుకోలేదన్న టాక్ వినిపించింది. అయినప్పటికీ ఈ చిత్రం రూ.100 కోట్ల మార్క్‌ని దాటి బాలయ్య బాక్సాఫీస్ సత్తాని మరోసారి నిరూపించింది. ప్రస్తుతం బాలకృష్ణ దర్శకుడు గోపీచంద్ మలినేనితో ఒక యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు. ఆసక్తికరంగా, ఈ ప్రాజెక్ట్‌కు మొదట అనుకున్న కథను పక్కనపెట్టి మరింత పవర్‌ఫుల్‌గా ఉండే మరో కథతో ముందుకు వెళ్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఇలాంటి సమయంలో బాలయ్య మరో ఇంట్రెస్టింగ్ కాంబినేషన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వబోతున్నారన్న వార్తలు టాలీవుడ్‌లో హాట్‌టాపిక్‌గా మారాయి. మలయాళ సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ దర్శకుడు హనీఫ్ అదెనితో బాలకృష్ణ ఓ భారీ యాక్షన్ సినిమా చేయనున్నారన్న ప్రచారం జోరుగా వినిపిస్తోంది. ఈ చిత్రాన్ని అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మించనున్నారని, ఇది పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కే అవకాశముందని సమాచారం. అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ ఈ కాంబినేషన్ వార్తలతో బాలయ్య అభిమానులు భారీ అంచనాలు పెంచుకుంటున్నారు. హనీఫ్ అదెని అంటేనే స్టైలిష్ యాక్షన్, ఇంటెన్స్ మేకింగ్, వయొలెన్స్‌కు కొత్త డెఫినిషన్ అనే పేరు ఉంది. ఆయన సినిమాల్లో కథకంటే ప్రజెంటేషన్, స్క్రీన్‌పై కనిపించే రా ఎనర్జీకి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. ముఖ్యంగా ఇటీవల విడుదలైన 'మార్కో' చిత్రంతో హనీఫ్ దక్షిణాది ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. విపరీతమైన హింస, రక్తపాతం ఉందంటూ విమర్శలు ఎదురైనా, టార్గెటెడ్ ఆడియెన్స్‌ను మాత్రం ఈ సినిమా బాగా మెప్పించింది. ఇలాంటి టేకింగ్ స్టైల్ బాలకృష్ణ మాస్ ఇమేజ్‌కు మరింత బలాన్నిస్తుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. హనీఫ్ అదెని కెరీర్ విషయానికి వస్తే, 2017లో మమ్ముట్టి నటించిన 'ది గ్రేట్ ఫాదర్'తో దర్శకుడిగా పరిచయమయ్యారు. ఆ తర్వాత రచయితగా అబ్రహామింతె సంతతిక్కల్, దర్శకుడిగా మిఖాయిల్ వంటి యాక్షన్ చిత్రాలతో తనదైన ముద్ర వేశారు. మలయాళంలో యాక్షన్ సినిమాలకు సరికొత్త శైలిని తీసుకొచ్చిన దర్శకుడిగా హనీఫ్‌కు మంచి గుర్తింపు ఉంది. ఇప్పుడు ఆయన బాలకృష్ణతో సినిమా చేస్తే, అది తెలుగు సినీ పరిశ్రమలో ఓ కొత్త ట్రెండ్‌ను సెట్ చేసే అవకాశం ఉందనే అభిప్రాయం వినిపిస్తోంది. అయితే ఈ వార్తల్లో నిజమెంతుందో తెలియాలంటే మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే.



# 'ధురంధర్ 2' పాన్ ఇండియా రిలీజ్..




గతేడాది బాలీవుడ్‌ను షేక్ చేసిన భారీ బ్లాక్‌బస్టర్ ధురంధర్ మరోసారి వార్తల్లో నిలిచింది. వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో రణవీర్ సింగ్ పవర్‌ఫుల్ నటన ప్రేక్షకులను ఆకట్టుకుంది. దర్శకుడు ఆదిత్య ధర్ స్టోరీ టెల్లింగ్ సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది. ఈ సినిమాకి సంబంధించి సెకండ్ పార్ట్ మార్చి 19న ఐదు భాషల్లో విడుదల కానుంది. ఈసారి పాన్ ఇండియా రిలీజ్ కావడంతో సెకండ్ పార్ట్ 2పై భారీ అంచనాలున్నాయి. గతేడాది బాలీవుడ్‌కి ఊపిరి పోసిన సినిమాల్లో అగ్రస్థానంలో నిలిచింది 'ధురంధర్'. మూడున్నర గంటల నిడివితో రూపొందిన ఈ యాక్షన్ స్పై థ్రిల్లర్ ప్రేక్షకులను చివరి నిమిషం వరకూ కట్టిపడేసింది. వాస్తవ సంఘటనలు, ఇంటెలిజెన్స్ ఏజెన్సీల నేపథ్యంతో సాగే పవర్‌ఫుల్ కథనం ఈ సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది. కథలోని తీవ్రతను తెరపై అద్భుతంగా ఆవిష్కరించిన దర్శకుడు ఆదిత్య ధర్ మరోసారి తన స్టోరీ టెల్లింగ్ సత్తా ఏంటో నిరూపించారు. హీరోగా నటించిన రణవీర్ సింగ్ కెరీర్‌లోనే ఇది మోస్ట్ పవర్‌ఫుల్ రోల్‌గా చెప్పుకోవచ్చు. ఆయన ఎనర్జీ, బాడీ లాంగ్వేజ్, భావోద్వేగాల ప్రదర్శనకు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. హై వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్సులు, గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లే, బలమైన నటనలతో 'ధురంధర్' బాలీవుడ్ రికార్డులను తిరగరాసింది. సింగిల్ లాంగ్వేజ్‌లో విడుదలై వరల్డ్‌వైడ్‌గా రూ.130 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి 2025లో అత్యధిక కలెక్షన్లు సాధించిన ఇండియన్ మూవీగా చరిత్ర సృష్టించింది. ఈ ఘన విజయం తర్వాత ఈ కథ ఒక్క భాగంతో ముగియదని దర్శకుడు ముందే ప్రకటించారు. ఇప్పుడు అదే మాట నిజమవుతూ ' ధురంధర్ 2 ' రిలీజ్ డేట్‌పై క్లారిటీ వచ్చింది. 2026 మార్చి 19న ఈ సీక్వెల్‌ను థియేటర్లలోకి తీసుకురావాలని మేకర్స్ నిర్ణయించారు. తొలి భాగం సక్సెస్‌ను దృష్టిలో పెట్టుకుని ఈసారి సినిమాను పాన్ ఇండియా స్థాయిలో ఐదు భాషల్లో విడుదల చేయనున్నారు. కథా విస్తృతి, పాత్రల లోతు దృష్ట్యా రెండో భాగంలో మరింత గ్రాండ్ స్కేల్, కొత్త పాత్రలు, భారీ యాక్షన్ ఎపిసోడ్‌లు ఉంటాయని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ప్రీఉప్రొడక్షన్ పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం (ఫిబ్రవరి 3) మధ్యాహ్నం 12.12 గంటలకు టీజర్ విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అయితే మార్చి 19 డేట్ ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. అదే రోజున ఇప్పటికే కొన్ని ఇతర చిత్రాలు విడుదలకు సిద్ధమవుతున్నాయి. అందులో ఒకటి కన్నడ స్టార్ యశ్ నటించిన టాక్సిక్ కాగా, మరోటి అడివి శేష్ హీరోగా నటించిన డెకాయిట్. 'ధురంధర్ 2' వంటి భారీ పాన్ ఇండియా మూవీ అదే రోజున వస్తే, ఈ సినిమాల రిలీజ్ ప్లాన్స్‌పై ప్రభావం పడే అవకాశం ఉందన్న చర్చ మొదలైంది. మొత్తానికి, 'ధురంధర్' బ్రాండ్ క్రేజ్ దృష్ట్యా 2026 మార్చి 19 బాక్సాఫీస్ వద్ద హాట్ డేట్‌గా మారడం ఖాయం. ఫస్ట్ పార్ట్ కేవలం హిందీలోనే రిలీజై బాక్సాఫీస్‌ని షేక్ చేయగా.. ఇప్పుడు ఏకంగా ఐదు భాషల్లో రిలీజ్ అవుతోన్న సెకండ్ పార్ట్ ఇంకెన్ని రికార్డులు క్రియేట్ చేస్తుందోనని ఇండస్ట్రీ వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.

# 'డెకాయిట్' మళ్లీ వాయిదా ?..




టాలీవుడ్ హీరో అడివి శేష్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ డెకాయిట్ రిలీజ్ వాయిదా పడినట్లు తెలుస్తోంది. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్న ఈ చిత్రానికి షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. శేష్‌కు జంటగా మృణాల్ ఠాకూర్ నటిస్తున్నారు. యాక్షన్‌తో పాటు వైలెంట్ లవ్ స్టోరీగా తెరకెక్కుతున్న ఈ సినిమాను ముందుగా మార్చి 19న విడుదల చేయాలని భావించారు. అయితే పోస్ట్‌ఉప్రొడక్షన్, వీఎఫ్‌ఎక్స్ పనుల కారణంగా రిలీజ్‌ను ఏప్రిల్ మొదటి వారం లేదా ఏప్రిల్ 10కి మార్చనున్నట్లు సమాచారం. టాలీవుడ్‌లో విభిన్న చిత్రాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో అడివి శేష్ నటిస్తున్న తాజా యాక్షన్ థ్రిల్లర్ ' డెకాయిట్ 'పై భారీ అంచనాలున్నాయి. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని షానీల్ డియో డైరెక్ట్ చేస్తున్నారు. ఈ మూవీలో బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా అనురాగ్ కశ్యప్, ప్రకాష్ రాజ్, సునీల్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. యాక్షన్‌తో పాటు గ్రిప్పింగ్ లవ్ స్టోరీగా 'డెకాయిట్' రూపొందుతోంది. అనౌన్స్‌మెంట్ వీడియోతోనే ఇది రొటీన్ సినిమాలకంటే భిన్నమైన కాన్సెప్ట్‌తో వస్తోందని మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఇప్పటివరకు క్లాస్, స్టైలిష్ యాక్షన్ పాత్రలతో మెప్పించిన అడివి శేష్ ఈ సినిమాలో పూర్తిగా మాస్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌లో కనిపించనుండటంతో మూవీపై అంచనాలు మరింత పెంచుతోంది. టీజర్‌ను పూర్తిగా అవుట్ అండ్ అవుట్ యాక్షన్ సన్నివేశాలతో కట్ చేయడం సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచింది. 'ఇది ఒక ప్రేమకథ' అనే ట్యాగ్‌లైన్‌కు తగ్గట్టుగా వైలెంట్ లవ్ స్టోరీని చూపించబోతున్నట్లు మేకర్స్ హింట్ ఇచ్చారు. అడివి శేష్ మాస్ రోల్‌లో చాలా ఈజ్‌తో కనిపించగా మృణాల్ ఠాకూర్ కూడా డిఫరెంట్ షేడ్ ఉన్న పాత్రలో నటించినట్లు తెలుస్తోంది. యాక్షన్ సన్నివేశాలతో పాటు హీరో హీరోయిన్ మధ్య లవ్ ట్రాక్‌ను కొత్తగా డీల్ చేసినట్లు అర్థమవుతోంది. చాలాకాలంగా సెట్స్ మీదున్న ఈ చిత్రాన్ని 2026 మార్చి 19న ఉగాది కానుకగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. అయితే పోస్ట్‌ఉప్రొడక్షన్ పనులు, విజువల్ ఎఫెక్ట్స్ క్వాలిటీ విషయంలో ఎలాంటి రాజీ పడకూడదనే ఉద్దేశంతో నిర్మాతలు ఈ చిత్ర విడుదలని వాయిదా వేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వినిపిస్తున్న బజ్ ప్రకారం, 'డెకాయిట్' ఏప్రిల్ మొదటి వారంలో లేదా ఏప్రిల్ 10వ తేదీన థియేటర్లలోకి వచ్చే అవకాశముంది. సమ్మర్ సీజన్‌లో విడుదలైతే కలెక్షన్లకు మరింత ప్లస్ అవుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. అయితే ఈ విషయంలో మరో టాక్ కూడా వినిపిస్తోంది. మార్చి 19న బాలీవుడ్ భారీ పాన్ ఇండియా చిత్రం ' ధురంధర్ 2 ' విడుదలకు సిద్ధమవుతోంది. ఈసారి హిందీ మాత్రమే కాకుండా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో ఈ చిత్రాన్ని పాన్ ఇండియా రేంజులో విడుదల చేస్తున్నారు. ఫస్ట్ పార్ట్ బ్లాక్‌బస్టర్ కావడంతో సెకండ్ పార్ట్‌పై భారీ అంచనాలున్నాయి. ఈ నేపథ్యంలోనే అంత భారీ చిత్రంతో పోటీ రావడం ఇష్టం లేకే 'డెకాయిట్' మేకర్స్ వెనక్కి తగ్గినట్లుగా టాక్ వినిప్తోంది. అయితే ఈ నిర్ణయంపై చాలామంది పాజిటివ్‌గా స్పందిస్తున్నారు. 'ధురంధర్ 2'ని దృష్టిలో పెట్టుకుని 'డెకాయిట్'ని వాయిదా వేసుకోవడం తెలివైన నిర్ణయంగా ప్రశంసిస్తున్నారు. అయితే ఈ వాయిదా వార్తలపై మేకర్స్ నుంచి అధికారికంగా క్లారిటీ రావాల్సి ఉంది. మొత్తానికి 'డెకాయిట్' పై అంచనాలు మాత్రం తగ్గకుండా రోజురోజుకీ మరింత పెరుగుతుండటం విశేషం.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com